Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 31] AMARAVATI, WEDNESDAY, NOVEMBER 22, 2017.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2017.

## L. A. BILL No. 31 of 2017

**A BILL TO PROVIDE FOR THE EXERCISE OF CERTAIN ADDITIONAL FUNCTIONS BY THE ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION WITH RESPECT TO THE SERVICES OF THE UNIVERSITIES.**

Be it enacted by the Legislature of State of Andhra Pradesh in the Sixty- eighth year of the Republic of India as follows:

**Chapter - I**

Short title, Extent and Commencement

1. (1) This Act may be called the Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the Services of Universities) Act, 2017.

(2) It extends the whole State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

## Chapter - II

Definitions

**2.** In this Act, unless the context otherwise requires : -

(1) "Administrative and Ministerial Staff" means the non-teaching staff of the University other than Teachers of the University as defined in the respective Acts of the Universities specified in the Schedule.

(2) "APPSC" means the Andhra Pradesh Public Service Commission constituted under Article 315 of the Constitution of India.

(3) Executive Council / Board of Management / Executive Board means the Executive Council / Board of Management / Executive Board as defined in the Acts of Universities specified in the Schedule.

(4) "Government" means the Government of Andhra Pradesh

(5) "Teachers of the University" means Teachers of the University as specified in the schedule

(6) "Written Test" includes descriptive type examination and/or objective type examination and/or computer based examination and/or interview/oral test/ personality test.

## Chapter III

Entrustment of additional functions to APPSC

**3.** Notwithstanding anything contained in the Acts of Universities specified in the Schedule and the Statutes, Ordinances, **Regulations** and rules made there under, the Andhra Pradesh Public Service Commission.. shall conduct the Written Test, in addition to the minimum norms prescribed in the Acts of the respective Universities, for recruitment of Teachers and Administrative/Ministerial Staff of the University on the decision of the Executive Council / Board of Management / Executive Board of the University concerned by entering into a Memorandum of Understanding (MoU) with the University concerned.

Provided that where same category of posts in the same subject are requisitioned for recruitment by different Universities, a common written test shall be conducted for all such posts.

## Chapter IV

Power to remove difficulties:

**4.** If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government, may, by order, make such provision not inconsistent with the provisions of this Act as may appear to them necessary or expedient for removing the difficulty.

## THE SCHEDULE

(i) Andhra University (AU), Sri Venkateswara University(SVU), Sri Krishnadevaraya University (SKU), Acharya Nagarjuna University (ANU), Adikavi Nannayya University (AKNU), Yogi Vemana University (YVU), Dr. B.R. Ambedkar University (Dr.BRAU), Krishna University (KrU), Vikrama Simhapuri University (VSU), Rayalaseema University (RU) established under Section 3 of the Andhra Pradesh Universities Act, 1991.

(ii) Damodaram Sanjivayya National Law University established under Section 3 of the Damodaram Sanjivayya National Law University Act, 2008.

(iii) Dr. NTR University of Health Sciences established under Section 3 of the Dr. NTR University of Health Sciences Act, 1986.

(iv) Dr. YSR Horticultural University established under Section 3 of the Dr. YSR Horticultural University Act, 2007.

(v) Dravidian University established under Section 3 of the Dravidian University Act, 1997.

(vi) Jawaharlal Nehru Technological University at Ananthapuramu and Kakinada established under Section 3 of the Jawaharlal Nehru Technological Universities Act, 2008.

(vii) Rajiv Gandhi University of Knowledge Technologies at Idupulapaya and Nuzvidu established under Section 3 of the Rajiv Gandhi University of Knowledge Technologies Act, 2008.

(viii) Sri Padmavathi Mahila Viswavidyalayam established under Section 3 of Sri Padmavathi Mahila Viswavidyalayam Act, 1983.

(ix) Sri Venkateswara Institute of Medical Sciences established under Section 3 of Sri Venkateswara Institute of Medical Sciences Act, 1995.

(x) Sri Venkateswara Veterinary University established under Section 3 of Sri Venkateswara Veterinary University Act, 2005.

(xi) Acharya N.G. Ranga Agricultural University established under Section 3 of the Acharya N.G. Ranga Agricultural University Act, 1963.

(xii) Moulvi Abdul Haq Urdu University established under Section 3 of the Moulvi Abdul Haq Urdu University Act, 2016.

(xiii) Sri Venkateswara Vedic University established under Section 3 of Sri Venkateswara Vedic University Act, 2006.

## STATEMENT OF OBJECTS AND REASONS

The appointments of the teaching and non-teaching staff of the Universities in the State of Andhra Pradesh are being made by the Universities concerned as per the provisions of the respective University Acts and Statutes.

The Universities shall give more emphasis for the academic excellence including research and effective administration of a University. Whereas the administrative machinery of the Universities gives utmost attention in the matters of appointments, hindering the efficient management of the Universities. Further, the Government have received complaints of widespread irregularities in making appointments in the teaching and non-teaching posts in the Universities.

The Government have examined the matter and accordingly decided to entrust the responsibility of conducting test, on the decision of the Executive Council / Board of Management / Executive Board of the University concerned, for recruitment to the posts of teaching and non-teaching in the Universities through APPSC.

As per Article 321 of the Constitution of India, legislation is necessary to authorize APPSC to exercise the additional functions with respect to the Universities. After making such a legislation, the University concerned and APPSC shall enter into a Memorandum of Understanding (MoU) on the terms and conditions to conduct recruitment process collectively to the posts of teaching and non-teaching as defined in the Universities.

Therefore, the Government have decided to bring a separate legislation for the said purpose.

**NARA CHANDRABABU NAIDU,**
CHIEF MINISTER.

## FINANCIAL MEMORANDUM

The expenses that may be incurred by the APPSC for the exercise of additional functions for conduct of test to teaching and non-teaching posts, as defined, in the Universities Acts in the State of Andhra Pradesh will be met from Consolidated Fund of the State.

**NARA CHANDRABABU NAIDU,**
CHIEF MINISTER.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the Services of Universities) Bill, 2017, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**NARA CHANDRABABU NAIDU,**
CHIEF MINISTER.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, నవంబరు 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 31వ శాసనసభ బిల్లు

**విశ్వవిద్యాలయముల సేవలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను కొన్ని అదనపు కృత్యములను నిర్వర్తించుటను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

**అధ్యాయము-1**

1\. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (విశ్వవిద్యాలయముల సర్వీసులకు సంబంధించి అదనపు కృత్యములను అప్పగించుటకైన) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటికిని విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలు లోనికి వచ్చును.

**అధ్యాయము-2**

2\. ఈ చట్టములో, సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప:- నిర్వచనములు.

(1) "పరిపాలక మరియు మినిస్టీరియల్ సిబ్బంది" అనగా అనుసూచిలో నిర్దిష్టపరచబడిన విశ్వవిద్యాలయములకు చెందిన సంబంధిత ఆయా చట్టములలో నిర్వచించబడినట్లుగా విశ్వవిద్యాలయ అధ్యాపకులు కానట్టి విశ్వవిద్యాలయమునకు చెందిన బోధనేతర సిబ్బంది అని అర్థము.

(2) "ఏ.పి.పి.ఎస్.సి" అనగా భారత సంవిధానములోని 315వ అనుచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను అని అర్థము.

(3) కార్యనిర్వాహక కౌన్సిలు/యాజమాన్య బోర్డు/కార్యనిర్వాహక బోర్డు అనగా అనుసూచిలో నిర్దిష్టపరచబడిన విశ్వవిద్యాలయములకు చెందిన చట్టములలో నిర్వచించబడినట్లుగా కార్యనిర్వాహక కౌన్సిలు/యాజమాన్య బోర్డు/ కార్యనిర్వాహక బోర్డు అని అర్థము.

(4) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అని అర్థము.

(5) "విశ్వవిద్యాలయ అధ్యాపకులు" అనగా అనుసూచిలో నిర్దిష్టపరచబడినట్లుగా విశ్వవిద్యాలయమునకు చెందిన అధ్యాపకులు అని అర్థము.

(6) "వ్రాత పరీక్ష"లో వివరణాత్మక తరహా పరీక్ష మరియు/లేదా విషయాత్మక తరహా పరీక్ష మరియు/లేదా కంప్యూటర్ ఆధారిత పరీక్ష మరియు/లేదా ముఖాముఖి/మౌఖిక పరీక్ష/వ్యక్తిత్వ పరీక్ష చేరి ఉంటాయి.

## అధ్యాయము-3

ఏ.పి.పి.ఎస్.సి.కి అదనపు కృత్యములను అప్పగించుట.

3. (1) అనుసూచిలో నిర్దిష్టపరచబడిన విశ్వవిద్యాలయ చట్టములు మరియు అందు చేయబడిన పరినియమములు, అధినియమములు, వినియమములు మరియు అందు చేయబడిన నియమములలో ఏమి ఉన్నప్పటికీ, సంబంధిత విశ్వవిద్యాలయము మరియు ఏ.పి.పి.ఎస్.సి. మధ్య ఒక అవగాహనా పత్రమును వ్రాసుకొనుట ద్వారా సంబంధిత విశ్వవిద్యాలయము యొక్క కార్యనిర్వాహక కౌన్సిలు/యాజమాన్య బోర్డు/కార్యనిర్వాహక బోర్డు నిర్ణయముపై విశ్వవిద్యాలయ అధ్యాపకులు మరియు పరిపాలక/మినిస్టీరియల్ సిబ్బంది నియామకం నిమిత్తం సంబంధిత విశ్వవిద్యాలయములకు చెందిన చట్టములలో విహితపరచబడిన కనీస ప్రమాణములకు అదనముగా వ్రాత పరీక్షను నిర్వహించవలెను.

అయితే, వివిధ విశ్వవిద్యాలయములలో నియామకము కొరకు అదే సబ్జెక్టులో అవే కేటగిరీ పదవులు ఆవశ్యకమయినపుడు, అట్టి పదవుల కొరకు ఒక ఉమ్మడి వ్రాత పరీక్షను నిర్వహించవలెను.

## అధ్యాయము-4

చిక్కులను తొలగించుటకు అధికారము.

4. ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేకుండునట్టియు ఆ చిక్కును తొలగించు నిమిత్తము అవసరమని లేదా ఉపయుక్తమని తమకు తోచునట్టి నిబంధనను ఉత్తరువు ద్వారా చేయవచ్చును.

## అనుసూచి

(i) ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టము, 1991లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన ఆంధ్ర విశ్వవిద్యాలయము (ఏయు), శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయము (ఎస్.వి.యు), శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయము (ఎస్.కె.యు), ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము (ఏ.ఎన్.యు), ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయము (ఏ.కె.ఎన్.యు), యోగి వేమన విశ్వవిద్యాలయము (వై.వి.యు), డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయము (డా.బి.ఆర్.ఎ.యు), కృష్ణ విశ్వవిద్యాలయము (కె.ఆర్.యు), విక్రమ సింహపురి విశ్వవిద్యాలయము (వి.ఎస్.యు), రాయలసీమ విశ్వవిద్యాలయము (ఆర్.యు).

(ii) దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ చట్టము, 2008లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయము.

(iii) డా.ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ చట్టము, 1986లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన డా.ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయము.

(iv) డా.వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టము, 2007లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన డా.వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము.

(v) ద్రావిడ విశ్వవిద్యాలయ చట్టము, 1997లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన ద్రావిడ విశ్వవిద్యాలయము.

(vi) జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల చట్టము, 2008 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన అనంతపురం మరియు కాకినాడలలోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము.

(vii) రాజీవ్‌గాంధీ సాంకేతిక విజ్ఞాన విశ్వవిద్యాలయ చట్టము, 2008 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన ఇడుపులపాయ మరియు నూజివీడులలోని రాజీవ్‌గాంధీ సాంకేతిక విజ్ఞాన విశ్వవిద్యాలయము.

(viii) శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయ చట్టము, 1983లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయము.

(ix) శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన శాస్త్రముల సంస్థ చట్టము, 1995లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన శాస్త్రముల సంస్థ.

(x) శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయ చట్టము, 2005లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయము.

(xi) ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టము, 1963లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము.

(xii) మౌల్వీ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయ చట్టము, 2016 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన మౌల్వీ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయము.

(xiii) శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ చట్టము, 2006లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయము.

## ఉద్దేశాలు - కారణాలు

ఆయా విశ్వవిద్యాలయముల చట్టములు మరియు పరినియమములలోని నిబంధనల ప్రకారము, సంబంధిత విశ్వవిద్యాలయములచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని విశ్వవిద్యాలయములకు చెందిన బోధన మరియు బోధనేతర సిబ్బంది నియామకములను చేయుట జరుగుచున్నది.

విశ్వవిద్యాలయమునకు చెందిన పరిశోధన మరియు సమర్థవంతమైన పరిపాలనతో సహా విద్యా విషయక విశిష్టత కొరకు విశ్వవిద్యాలయములు మరింత శ్రద్ధ వహించవలెను. కాగా, విశ్వవిద్యాలయముల పరిపాలక యంత్రాంగము, విశ్వవిద్యాలయముల సమర్ధ నిర్వహణకు ఆటంకము కలుగజేస్తూ, నియామకపు విషయాలలో అత్యంత శ్రద్ధను కనపరుస్తున్నది. అంతేకాకుండా, విశ్వవిద్యాలయములలోని బోధన మరియు బోధనేతర పదవుల నియామకములు చేయుటలో విస్తృతంగా అవకతవకలు జరిగినట్లుగా ప్రభుత్వమునకు ఫిర్యాదులు అందాయి.

ప్రభుత్వము ఈ విషయమును పరిశీలించినది. ఆ ప్రకారముగా, ఏ.పి.పి.ఎస్.సి. ద్వారా బోధన మరియు బోధనేతర పదవుల నియామకము కొరకు సంబంధిత విశ్వవిద్యాలయమునకు చెందిన కార్యనిర్వాహక కౌన్సిలు/యాజమాన్య బోర్డు/కార్యనిర్వాహక బోర్డు నిర్ణయముపై పరీక్షను నిర్వహించే బాధ్యతను అప్పగించవలెనని నిర్ణయించడమయినది.

భారత సంవిధానములోని 321వ అనుచ్ఛేదము ప్రకారము, విశ్వవిద్యాలయములకు సంబంధించి అదనపు కృత్యములను నిర్వర్తించుటకుగాను ఏ.పి.పి.ఎస్.సి.కి అధికారమును ఇచ్చుటకై శాసనిక చర్య అవసరమై ఉన్నది. అట్టి శాసనమును చేసిన మీదట, విశ్వవిద్యాలయములలో నిర్వచించబడినట్లుగా బోధన మరియు బోధనేతర పదవులకు నియామక ప్రక్రియను సమిష్టిగా నిర్వహించడానికై షరతులు మరియు నిబంధనలపై సంబంధిత విశ్వవిద్యాలయము మరియు ఏ.పి.పి.ఎస్.సి. ఒక అవగాహన పత్రము (ఎం.ఓ.యు)ను వ్రాసుకొనవలెను.

అందుచేత, సదరు ప్రయోజనము నిమిత్తము ప్రభుత్వము ఒక ప్రత్యేక శాసనము చేయవలెనని నిర్ణయించినది.

నారా చంద్రబాబు నాయుడు,
ముఖ్యమంత్రి.

## ఆర్థిక వివరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని విశ్వవిద్యాలయముల చట్టములలో నిర్వచించబడినట్లుగా బోధన మరియు బోధనేతర పదవులకు పరీక్షను నిర్వహించుట కొరకు అదనపు కృత్యములను నిర్వర్తించుటకుగాను ఏ.పి.పి.ఎస్.సి.చే భరించదగు వ్యయములను రాష్ట్ర సంచిత నిధి నుండి భరించవలసి వుంటుంది.

నారా చంద్రబాబు నాయుడు,
ముఖ్యమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (విశ్వవిద్యాలయముల సర్వీసులకు సంబంధించి అదనపు కృత్యములను అప్పగించుటకైన) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

నారా చంద్రబాబు నాయుడు,
ముఖ్యమంత్రి.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati